చర్మకారులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

రామంతాపూర్,జూన్ 7 : చర్మకారులు పారిశ్రామిక వేత్తలుగా తయారు కావాలని అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాపోల్‌రాములు పిలుపు నిచ్చారు. శుక్రవారం హబ్సిగూడ సుప్రభాత్ హోటల్‌లో దళిత్ ఇండిస్ట్రియల్ సహకారంతో జరిగిన వర్క్ షాప్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. చర్మకారులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వందరోజుల కార్యక్రమాన్ని అమలు చేయాలన్నారు. ముఖ్య మంత్రి రెవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా రెండు లెదర్ పార్కులను ఏర్పాటు చేస్తామన్నారని, వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో రామ గుండం థర్మల్ పవర్ కార్పొరేషన్ మాజీ డీజీఎం ఆరెపల్లి రాజేందర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం,చంద్ర మౌళి, సారయ్య, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

వాహనదారులకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఏసీపీ వెంకట్ రెడ్డి

మేడ్చల్, జూన్ 7 : ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి అన్నారు. మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం నంబరు ప్లేట్ లేకుండా వాహనాలు నడుపు తున్న వారికి ఏసీపీ కౌన్సెలింగ్ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని సూచిం చారు. నంబరు ప్లేట్ లేకుండా వాహ నాలు నడిపితే జరిమానా విధిస్తామ న్నారు. అదేవిధంగా రాంగ్ రూట్లో వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణం కావొద్దని సూచించారు.

మౌలిక సదుపాయాలు కల్పిస్తాం..

● మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

బోయిన్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో అభివృద్ధి పనులపై బీఆర్ఎస్ నాయకులతో చర్చిస్తున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి, జూన్ 7: ప్రజలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్ర వారం బోయిన్‌పల్లిలోని క్యాంపు కార్యాల యంలో నియోజకవర్గ అభివృద్ధి పనులపై బీఆర్ఎస్ నాయకులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైల్వే లెవల్ క్రాసిం గ్‌ల వద్ద అధికారుల సహకారంతో ఆర్‌యూ బీలను నిర్మించడానికి కృషి చేస్తామన్నారు. వరద ముంపు ఎదుర్కొంటున్న కాలనీల్లో బాక్స్‌డ్రైన్‌లు, కాలువలు, సీసీ బీటీ రోడ్లు, తాగునీటి సమస్యలను యుద్ధప్రాతిపదికన చేపడతామని పేర్కొన్నారు. ఇప్పటికే టెండ ర్‌లు వేసి మధ్యలో ఆగిన పనులను వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులకు సూ చించినట్లు తెలిపారు. సమావేశంలో కార్పొరే టర్లు శాంతిశ్రీనివాస్‌రెడ్డి, సునీతరాముయా దవ్, మురుగేశ్, మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్, బీ. పరశురాంరెడ్డి, రావుల అంజయ్య, జేపీసీ వెంకన్న, జీకే హన్మంతరావు, ఉపేంద ర్‌రెడ్డి, రాముయాదవ్, కరంచంద్, చిన్నయా దవ్, శ్రీనివాస్‌గౌడ్, రమేశ్, డిల్లీ పరమేశ్, శ్రీనివాసులు, మల్లేశ్‌గౌడ్, సయ్యద్ మోసిన్, బాలకృష్ణ, భాగ్యానంద్, ఉస్మాన్, ఇబ్రహీం, వంశీ, మహేశ్, సూర్యప్రకాశ్, మల్లేశ్‌యాదవ్, నరేశ్, నరసింగరావు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన నేతలు

బీఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఎర్రవల్లిలోని ఫామ్‌హౌజ్‌లో ఆ పార్టీ శామీర్‌పేట మండల నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వారిలో మోహన్‌రెడ్డి, వంగ వెంకట్‌రెడ్డి, శ్రీశైలం గౌడ్ ఉన్నారు. – శామీర్‌పేట

నేడు ఆయుర్వేద మందు పంపిణీ

మేడ్చల్ రూరల్, జూన్ 7: మృగశిర కార్తె సందర్భంగా శనివారం కండ్లకోయ శివారులోని సాయిగీత ఆశ్రమంలో అస్తమా నివారణ ఆయుర్వేద మందును ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు నిర్వాహ కులు ఒక ప్రకటనలో తెలిపారు.

శ్రీరంగగిరి రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు

పూజలు నిర్వహిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు ప్రభుదాస్, దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్, జూన్ 7 : మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని శ్రీరంగగిరి రంగనాథస్వామి ఆల యంలో నవమ వార్షిక బ్రహ్మోత్స వాలు శుక్రవారం వైభవంగా జరి గాయి. సుప్రభాతసేవ, ధ్వజారోహణ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు జె. ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ శ్రీరంగగిరి గొప్ప ఆధ్యాత్మిక కేం ద్రంగా మారిందన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలి పారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జి.శ్రీనివాస్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, మహేందర్, జంపాల్‌రెడ్డి, నవీన్‌గౌడ్, సాయికుమార్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

చీర్యాల్‌లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో పాల్గొన్న కీసర ఎంపీపీ ఇందిరాలక్ష్మీనారాయణ, జడ్పీ వైస్ చైర్మన్ వెంకటేశ్, స్థానిక నాయకులు

కీసర, జూన్ 7 : పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని కీసర ఎంపీపీ మల్లారపు ఇందిరాల క్ష్మీనారాయణ, జడ్పీ వైస్ చైర్మన్ బెస్త వెంక టేశ్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినో త్సవం సందర్భంగా శుక్రవారం మండలం లోని చీర్యాల్ గ్రామంలో స్థానిక నాయకుల తో కలిసి వారు పాల్గొని క్లీన్ అండ్ గ్రీన్ కార్య క్రమాన్ని చేపట్టారు. అంతకుముందు ర్యాలీ తీసి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్య క్రమంలో మాజీ సర్పంచ్ తుంగ ధర్మేందర్, శివలింగాల శ్రీనివాస్‌గౌడ్, శ్రీహరిగౌడ్, నర్సింగ్‌రావు, రాంరెడ్డి, కృష్ణారెడ్డి, ఎస్. శ్రీని వాస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

గ్రూప్1 పరీక్షలకు ఈసీఐఎల్ నుంచి ప్రత్యేక బస్సులు

చర్లపల్లి, జూన్ 7 : హైదరాబాద్‌లో జర గనున్న గ్రూప్-1 పరీక్షలకు ఈసీఐఎల్ బస్ టెర్మినల్ నుంచి ఆయా పరీక్షా కేంద్రా లకు ప్రత్యేక బస్సులు నడిపిస్తున్నామని కుషాయిగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ చంద్ర కాంత్ పేర్కొన్నారు. శుక్రవారం డిపో కార్యాలయంలో డీఎం మాట్లాడుతూ గ్రూప్- 1 పరీక్ష సందర్భంగా పలు రూట్ల లో బస్సులను ఏర్పాటు చేశామన్నారు.

ప్రధానంగా సికింద్రాబాద్, కోఠి, అఫ్జ ల్‌గంజ్, ఉస్మానియా యూనివర్సిటీ, ఘట్ కేసర్ తదితర రూట్లలో బస్సులను ఏర్పా టు చేశామని, పరీక్షా రాసే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఉద్యోగులు, కార్మికులు ఆర్టీసీకి గుర్తింపు తేవాలి

కుషాయిగూడ ఆర్టీసీ డిపోలో త్రైమాసిక అవార్డులు అందుకున్న సిబ్బందితో సంస్థ గ్రేటర్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు

చర్లపల్లి, జూన్ 7 : ఉద్యోగులు, కార్మికులు అంకితభావంతో పనిచేసి ఆర్టీసీకి గుర్తింపు తేవాలని సంస్థ గ్రేటర్ హైదరాబాద్ ఎగ్జిక్యూ టివ్ డైరక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కుషా యిగూడ ఆర్టీసీ డిపోలో శుక్రవారం సికింద్రా బాద్ రీజియన్ స్థాయిలో త్రైమాసికంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 24మంది ఉద్యోగు లకు అవార్డులు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణి కుల క్షేమమే ధ్యేయంగా కార్మికులు, ఉద్యో గులు పనిచేయాలన్నారు. ఉద్యోగులు 2017 పీఆర్‌సీ తీసుకున్నందున మరింత భాద్యతతో పనిచేయాలని సూచించారు. అదేవిధంగా కండక్టర్లు, డ్రైవర్లకు పలు విభాగాల్లో శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం డిపోలో నూతనంగా నిర్మించిన సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ హాల్‌ను ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ రిజియన్ మేనేజర్ ఖుస్రుఖాన్, డిప్యూటీ రీజి నల్ మేనేజర్ అపరేషన్ భీంరెడ్డి, కుషాయి గూడ డీఎం చంద్రకాంత్‌తో పాటు పదకొండు డిపోల మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

శిథిలావస్థ దవాఖానలకు నూతన భవనాలు నిర్మించాలి

హోమియో ఆసుపత్రిలో ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

రామంతాపూర్, జూన్ 7 : శిథిలావస్థకు చేరిన దవాఖానల స్థానంలో నూతన భవనాలు నిర్మిం చాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. శుక్రవారం హోమియో ఆసుపత్రి పెచ్చులూడిన ఘటనపై వారు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రి, ప్రధాన కార్యదర్శి కల్లూరి ధర్మేంద్ర మాట్లాడుతూ ఆసుపత్రిలో పెచ్చులూడటంతో గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభు త్వం తక్షణం రూ. 10 లక్షల గ్రాంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రిన్సి పాల్‌ను సస్పెండ్ చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, నాయ కులు శేఖర్, మాజిద్, అనిల్‌కుమార్, మహేశ్, గిరి బాబు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరగా ప్రారంభించాలని వినతి

జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

ఉప్పల్, జూన్ 7 : అభివృద్ధి పను లను త్వరగా ప్రారంభించాలని నాచారం కార్పొరేటర్ శాంతిసాయి జెన్‌శేఖర్ శుక్రవారం జోనల్ కమిష నర్ పంకజకు వినతిపత్రం అందజే శారు. వర్షాకాలంలో వస్తున్నందున నాచారం డిప్టిలింగ్ పనులు చేయలే దని పేర్కొన్నారు. బాబానగర్ ఎస్ టీపీ నుంచి నల్లచెరువు వరకు ట్రంక్ లైన్‌పై పలు కాలనీల నుంచి వర్షపు నీరు చేరుతుందని, దాంతో ప్రమాదం పొంచి ఉందన్నారు. ఇందిరానగ ర్‌లో ఉన్న ట్రంక్ లైన్ సిల్ది తొలగింపు పనులు చేపట్టాలని కమిషనర్‌ను కోరారు. ఆమె వెంట పలువురు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించాలి

అయోధ్యనగర్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న మేయర్ వెంకట్‌రెడ్డి

పీర్జాదిగూడ, జూన్7: పీర్జాది గూడ మున్సిపల్ కార్పొరేషన్ మొదటి డివిజన్‌లోని అయోధ్య నగర్, సుమ రెసిడెన్సియల్ కాల నీల్లో శుక్రవారం మేయర్ జక్క వెంకట్‌రెడ్డి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలోని సమస్యలను ప్రజ లను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు, భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పైపు లైన్ మరమ్మతుల అభివృద్ధి పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించాలని అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కాల నీవాసులు పాల్గొన్నారు.

అన్ని వార్డుల అభివృద్ధికి కృషి

మల్లికార్జుననగర్‌లో భూగర్భ డ్రైనేజీని ప్రారంభించిన పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్‌రెడ్డి

ఘట్‌కేసర్,జూన్ 7: మున్సిపా లిటీలోని అన్ని వార్డులను అభి వృద్ధి పర్చేందుకు కృషి చేస్తున్నా మని పోచారం మున్సిపల్ చైర్మన్ బి.కొండల్‌రెడ్డి తెలిపారు. 2వ వార్డు యంనంపేట్‌లోని మల్లికా ర్జున కాలనీలో రూ.11.50 లక్ష లతో నిర్మించిన భూగర్భ డ్రైనేజీని శుక్రవారం చైర్మన్ ప్రారంభించి మాట్లాడారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో కనీస సౌకర్యాలపై ప్రత్యేక దృష్టిపెట్టి అమలు చేస్తున్నామని తెలిపారు. వైస్ చైర్మన్ రెడ్యానాయక్, స్థానిక కౌన్సిలర్ ధనలక్ష్మి కాశయ్య,నాయకులు బుచ్చి రెడ్డి,రామకృష్ణచారి, కృష్ణగౌడ్, రామకృష్ణ, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన ఎలక్ట్రీషియన్‌కు ఆర్థిక సాయం

ఎలక్ట్రీషియన్‌కు ఆర్థిక సాయం అందిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

రామంతాపూర్,జూన్ 7 : రామంతాపూర్ కేసీఆర్ నగర్‌కు చెందిన ఎలక్ట్రీషియన్ భోగి రెండు నెలల క్రితం విధి నిర్వహణలో భాగంగా బిల్డింగ్ పైనుంచి కిందపడి తీవ్ర గాయాలపాలయ్యాడు. విషయం తెలుసు కున్న ఎలక్ట్రిషియన్ అసోసియేషన్ ప్రతిని ధులు కొండ బాల్‌రెడ్డి తదితరులు శుక్ర వారం భోగి ఇంటికి వెళ్లి ఆర్థిక సాయం అందజేశారు. సదరు బిల్డింగ్ యాజమాని భోగికి నష్టపరిహారం అందించకపోవడం పట్ల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శ్రీశైలం, రవీందర్‌సింగ్, అశోక్, రమేశ్, దేవేందర్, రవిచారి, మల్యా ద్రి, విష్ణువర్ధన్‌రెడ్డి, నాగరాజు, కృష్ణారెడ్డి, నవీ న్‌రెడ్డి, కోటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

చర్లపల్లి డివిజన్‌లో సమస్యలను పరిష్కరించండి

జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రాస్‌కు వినతిపత్రం అందజేస్తున్న చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

చర్లపల్లి, జూన్ 7 : చర్లపల్లి డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి శుక్రవారం జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్‌కు వినతిపత్రం అందజేశారు. డివి జన్‌లో వివిధ మతాల వారికి శ్మశానవా టికలు నిర్మించాలని గతంలోనే ప్రతిపాద నలు పంపామని, త్వరగా పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా విద్యుత్ స్తంభాల ఏర్పాటు, హైమాస్ట్ వీధిదీపాల నిర్వహణ మెరుగుప ర్చాలని తెలిపారు. డ్రైనేజీల తోపాటు నాలా లను అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయిం చాలని కమిషనర్‌ను కోరినట్లు ఆమె పేర్కొ న్నారు. కార్పొరేటర్ వెంట పలువురు నాయ కులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

ఘట్‌కేసర్, జూన్ 7: ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఏదులాబాద్ గ్రామంలో రేషన్ బియ్యం అక్రమం గా తరలిస్తుండగా పోలీసులు పటుకు న్నారు. సీఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి జిల్లా చీకటి మామిడి గ్రామానికి చెందిన ధీరావత్ ప్రశాంత్ (20) ఏదులాబాద్‌లో ఇంటింటికీ తిరిగి 7 క్వింటాళ్ల రేషన్ బియ్యం కొనుగోలు చేసి వాహనంలో తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలి పారు. పౌల్ట్రీఫారం, ఇటుక బట్టీల లేబ ర్‌కు బియ్యాన్ని ఎక్కువ ధరకు అమ్మ డానికి తరలిస్తున్నాడని, కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ వివరించారు.

వివిధ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 7: ఉస్మానియా యూనివర్సిటీ క్యాంప స్‌లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా సభ కాలేజ్ ఆఫ్ ఫైన్‌ఆర్ట్స్ అండ్ మీడి యా ఎడ్యుకేషన్(డీడీఎం ఎస్ కోఫేమ్)లో వివిధ కోర్సులకు దర ఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల చైర్‌పర్సన్ డాక్టర్ రమాప్రభ, ప్రిన్సి పాల్ విజయ శుక్రవారం ఒక ప్రక టనలో తెలిపారు. ప్రస్తుత విద్యాసంవ త్సరంలో బీఏ కర్ణాటక సంగీతం (ఫుల్ టైం), ఎంఏ కర్ణాటక సంగీతం (పార్ట్ టైం ఇన్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్) కోర్సుల్లో చేరేందుకు మహిళలు మాత్రమే అర్హు లని పేర్కొన్నారు. కర్ణాటక వోకల్‌లో ఒక ఏడాది బ్రిడ్జి కోర్సు, డిప్లొమా ఇన్ మ్యూజిక్(సంకీర్తన)లో 6 వారాల సర్టి ఫికెట్ కోర్సు, వీణ, వయోలిన్, కీబోర్డ్, ఫ్లూట్‌లో ఒక సంవత్సరం సర్టిఫి కెట్‌కోర్సు, సౌందర్య లహరి, ఆర్‌జే, వాయిస్ ఓవర్, యా క్టింగ్, యాంక రింగ్, న్యూస్ రీడింగ్, రిపోర్టింగ్,ఎడి టింగ్, డబ్బింగ్, కమ్యూ నికేషన్ స్కిల్స్‌లో సర్టిఫికెట్ కోర్సు, టెక్చర్ ఆర్ట్, రెసిన్ ఆర్ట్, లిప్పన్ ఆర్ట్, క్యాండిల్ మేకింగ్, తంజావూర్ పెయింటింగ్, కార్టూనింగ్, డాల్స్ మేకింగ్, క్రోచెట్, స్టోరీ టెల్లింగ్ విత్ ఫ్లాష్ కార్డ్స్, బ్యూటీ షియన్, హెయిర్ స్టైల్స్, కౌన్సెలింగ్ ఫర్ చిల్డ్రెన్ అవేర్‌నెస్ అంశాల్లో సర్టిఫి కెట్ కోర్సులను అందిస్తున్నట్లు పేర్కొ న్నారు. ఈ కోర్సుల్లో చేరేందుకు మహి ళలతో పాటు పురుషులు అర్హులని వివ రించారు. ఈ నెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు 9441768811, 9393949415 నంబర్లలో సంప్రదించాలన్నారు.

మున్సిపాలిటీ స్థలాన్ని కాపాడతాం..

● పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్‌రెడ్డి, కౌన్సిలర్లు

విలేకరులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ కొండల్‌రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు

ఘట్‌కేసర్, జూన్ 7 : ఆక్రమణకు గురువు తున్న మున్సిపాలిటీ స్థలాన్ని కాపాడి తీరుతా మని పోచారం మున్సిపాలిటీ చైర్మన్ బి.కొండ ల్‌రెడ్డి, కౌన్సిలర్లు అన్నారు. 3వ వార్డు యంనంపేట్ వెంకటేశ్వర కాలనీలో ఆక్రమ ణకు గురువుతున్న స్థలం మమ్మాటికీ మున్సి పాలిటీదేనని పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో వారు విలే కరుల సమావేశంలో మాట్లాడారు. మున్సిపా లిటీలోని పార్కు స్థలాలు, మిగులు స్థలాలు పూర్తిగా మున్సిపాలిటీ ఆస్తులుగానే పరిగ ణిస్తామన్నారు. ఈ స్థలం మాదే అంటూ కొందరు రియల్ వ్యాపారులు తప్పుడు పత్రా లు సృష్టించారని, వారిపై అధికారులు, పోలీ సులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. అక్రమార్కులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవా లని వారు డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకపోతామని స్పష్టం చేశారు. సమావేశంలో వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, రవీందర్, నాయకులు శేఖర్, కాశయ్య, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్, బాల్‌రెడ్డి, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను పూర్తి చేయాలి

పెండింగ్ పనులు పూర్తి చేయాలని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీ నివాస్‌రెడ్డి శుక్రవారం సికింద్రాబాద్‌లోని జోనల్ కమిషనర్ అభిలాషకు వినతిపత్రం అందజేశారు. ఆమె మల్లే శ్‌గౌడ్ ఉన్నారు. – మల్కాజిగిరి

ఆలయంలో వెండి సామగ్రి చోరీ

శామీర్‌పేట, జూన్ 7 : గుర్తు తెలి యని వ్యక్తులు గుడిలో వెండి సామ గ్రిని చోరీ చేసిన సంఘటన జీనోమ్ వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరి గింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లాల్‌గడీమలక్ పేట మెయిన్ రోడ్డు పక్కనే ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు గురువారం అర్ధ రాత్రి దొంగతనానికి పాల్పడ్డారు. కేజీ వెండి సామగ్రిని దొంగలించినట్టు ఆలయ అర్చకుడు మనోహన్ తెలి పారు. దొంగతనానికి పాల్పడిన వ్యక్తుల ఆచూకీ తెలుసుకునేందుకు పోలీసులు సీసీ కెమెరా పుటేజీని పరి శీలిస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

కాప్రాలో ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

రోడ్ల పక్కన అక్రమ కట్టడాలను జోనీబీతో తొలగిస్తున్న సర్కిల్ టౌన్‌ప్లానింగ్ సిబ్బంది

కాప్రా, జూన్ 7 : కాప్రాలో రోడ్లకు ఇరు వైపులా గత కొంతకాలంగా యథేచ్ఛగా కొన సాగుతున్న ఫుట్‌పాత్ ఆక్రమణలను సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుందరెడ్డి ఆదేశాలతో శుక్రవారం టౌన్‌ప్లానింగ్ అధికారులు కూల్చి వేశారు. రాధిక చౌరస్తా నుంచి దమ్మాయి గూడ రోడ్డులో కాప్రా చౌరస్తా, జమ్మిగడ్డ చౌరస్తా, సాకేత్, సాయిరాంనగర్ వరకు రోడ్ల ను ఆక్రమించి పలువురు షెడ్లను ఏర్పాటు చేసి ఇష్టానుసారంగా వ్యాపారాలు నిర్వహిస్తు న్నారని ఫిర్యాదులు రావడంతో అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి జేసీబీలతో తొలగిం చారు. రోడ్లను ఆక్రమించి ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు చేస్తే చట్టప్రకారం చర్యలు తీసు కుంటామని టౌన్‌ప్లానింగ్ ఏసీపీ గిరిధర్ హెచ్చరించారు. న్యాక్ ఇంజినీర్ యోగేందర్, గంగాధర్, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రూప్-1కు దరఖాస్తు చేయడంలో నిర్లక్ష్యం!

● 'మీ సేవా' కేంద్రం నిర్వాహకులపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు

మల్కాజిగిరి, జూన్ 7: గ్రూప్-1 పరీక్షకు దరఖాస్తు చేయడంలో మీసేవా కేంద్రం నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా అవకాశం పోయిందని, వారిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం సూర్యనగర్‌కు చెందిన సంకసర్ల సువర్ణ అల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. విద్యార్థిని తెలిపిన వివరాల ప్రకా రం.. ఈనెల 9న గ్రూప్-1 పరీక్ష ఉన్నందున సువర్ణ శుక్రవారం సాయంత్రం మార్చిలో తాను స్థానికంగా దరఖాస్తు చేసుకున్న భార్గవి సొల్యూషన్స్ మీ సేవా కేంద్రానికి రశీదు తీసుకుని వెళ్లారు. అయితే సర్వర్ పనిచే యడం లేదని, దరఖాస్తు కనిపించడం లేదని నిర్వాహకులు పేర్కొన్నారు. సువర్ణ మరో దగ్గ రికి వెళ్లి వివరాలు తెలుసుకోగా వారు దర ఖాస్తు చేయలేదని తేలిందని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగేళ్లుగా రూ.2లక్షలు ఖర్చుపెట్టి గ్రూప్-1కు చదువుకుంటే మీ సేవా కేంద్రం నిర్వాహకుల నిర్లక్ష్యంతో అన్యాయం జరిగిం దని, చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకోవా లని ఆల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మీ సేవా కేంద్రానికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. పూర్తి వివరాల అనంతరం కేసు నమోదు చేస్తామని వారు తెలిపారు.

డబుల్ బెడ్రూమ్ లబ్ధిదారులకు రక్షణ కల్పించాలి

కుషాయిగూడ సీఐ రాజునాయక్‌కు వినతిపత్రం అందిస్తున్న చైతన్యనగర్ డబుల్ బెడ్రూమ్ ఇండ్ల లబ్ధిదారులు

చర్లపల్లి, జూన్ 7 : మీర్‌పేట హెచ్‌బీకాలనీ చైతన్యనగర్ డబుల్ బెడ్రూమ్ కాలనీవాసు లకు అధికారులు రక్షణ కల్పించాలని పలు పురు లబ్ధిదారులు కోరుతున్నారు. చైతన్యన గర్‌లో ప్రభుత్వం అందజేసిన పట్టాలకు బదు లుగా కొందరు ప్రైవేట్ వ్యక్తులు కాలనీల్లోకి వచ్చి డబుల్ బెడ్రూమ్ వాసులను భయ భ్రాంతులకు గురి చేసి ఇండ్లను స్వాధీనం చేసుకుంటున్నారని, ఈ విషయమై అడిగితే భౌతిక దాడులకు దిగుతున్నారని పేర్కొ ంటున్నారు.

శుక్రవారం ఆరవ బ్లాక్‌లో ప్రైవేట్ వ్యక్తులు చొరబడి ఇండ్లకు తాళాలు వేయడంతో అడి గిన వారిపై దాడి చేయడంతో ఓ వ్యక్తి తీవ్ర గాయాలయ్యాయని, ఈ విషయాన్ని పోలీసు లకు ఫిర్యాదు చేశామని వారు తెలిపారు. గత ప్రభుత్వం కేటాయించిన ఇండ్లల్లోకి ప్రైవేట్ వ్యక్తులు రాకుండా చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు అధికారులను కోరుతున్నారు.

దాడులకు పాల్పడితే కఠిన చర్యలు : కుషాయిగూడ ఏసీపీ

ప్రభుత్వం కేటాయించిన డబుల్ ఇండ్ల లబ్ధిదారులపై ప్రైవేట్ వ్యక్తులు దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కుషాయిగూడ ఏసీపీ మహేశ్, ఇన్‌స్పెక్టర్